TIMES OF VARTHA (09-12-2024)MAA_times of varha main (13-2).qxd 12/9/2024 6:45 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ సోమవారం, 09 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 126 పేజీలు 08 వెల : 6/-


# నేటి నుంచి అసెంబ్లీ

**పలు బిల్లులకు ఆమోదం, కీలక అంశాలపై చర్చ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకున్న అధికార, ప్రతిపక్షాలు**

**కాళేశ్వరం, విద్యుత్ కేంద్రాలు, ధరణి, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై ప్రతిపక్షాన్ని ఇరకాటం పెట్టే వ్యూహంతో అధికార పక్షం**

**సమావేశాల పనిదినాలు వారం మించకపోవచ్చు అంటున్న అధికార పార్టీ**

**నెల రోజులు నిరహించాలి : ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

శాసనసభా, సమావేశాలు సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభం రోజునే పలు బిల్లులను సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. పింఛన్ చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) ఆ ర్డినెన్సు, తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ) ఆర్డినెన్సు, హైదరాబాదు మహానగర పాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్సు,తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) ఆర్డినెన్సు, తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) ఆర్డినెన్స్‌లను సభలో ప్రవేశపెడుతారు. విద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక, అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదిక, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ వార్షిక నివేదికలను సంబంధితశాఖల మంత్రులు సభలో ప్రవేశపెడుతారు.

## వాడివేడిగా సమావేశాలు

శాసనసభా, శాసనమండలి సమావేశాలు ఈసారి వాడీవేడిగా జరగనున్నాయి. సభలో అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టే వ్యూహంతో ప్రధాన ప్రతిపక్షం,

మిగతా 7లో..



# త్వరలో ఇంటింటికి టి ఫైబర్




- టి ఫైబర్ సేవలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- మరిన్ని సేవలతో మీ సేవ మొబైల్ యాప్
- రాష్ట్రంలో పెట్టుబడులకు ఒప్పందాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఇంటింటికి ఇంటర్‌నెట్ సేవలను తక్కువ ధరలకు అందించేందు ఉద్దేశించిన టి ఫైబర్ కనెక్టివిటీ త్వరలోనే అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో ఎంపిక చేసిన మూడు జిల్లాల్లోని ఒక్కో గ్రామంలో టి ఫైబర్ సేవలను మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సేవలను పరిగణలోకి తీసుకొని త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా టి ఫైబర్ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి పలు సంస్థలతో మంత్రి సమక్షంలో ఎంఓయులు జరిగాయి. టి ఫైబర్ ద్వారా మొబైల్, కంప్యూటర్, టివీ వినియోగించుకోవచ్చని మంత్రి చెప్పారు. టి ఫైబర్ ద్వారా శ్రీరాంపూర్ వాసులతో మంత్రి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్, సంగారెడ్డి జిల్లా సంఘంపేట, నారాయణపేట్ జిల్లా మద్దూరు గ్రామాల్లో టీ ఫైబర్ నెట్ సర్వీసులు అందుబాటులో వచ్చాయన్నారు. టీ-ఫైబర్ కోసం కొన్ని ప్రాంతాల్లో అటవీ శాఖ అనుమతులు రావాల్సి ఉందని మంత్రి తెలిపారు. అభివృద్ధి కేవలం హైదరాబాద్ వరకు మాత్రమే పరిమితం కాదని ముఖ్యమంత్రి అన్నారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యాన్ని కూడా బయటకు తీసుకువచ్చేలా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉపాధి పెంచే ప్రతి పరిశ్రమ మాకు ముఖ్యమని మంత్రి తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. అందుకే కొత్త ఎంఎస్‌ఎంఈ పాలసీ తీసుకువచ్చామన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు గత పదేళ్లుగా దాదాపుగా 4 వేల కోట్లు ఇన్సెంటివ్స్ ఇవ్వలేదని మంత్రి తెలిపారు. దశల వారిగా ఇన్సెంటివ్స్ ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎంఎస్‌ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

మిగతా 7లో..

# ఎయిర్ షో..అదుర్స్

- ఆకట్టుకున్న వాయుసేన విన్యాసాలు
- రాహుల్ సిప్లిగంజ్ ధూంధాం
- స్వయంగా వీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు
- ఆసక్తిగా తిలకించిన వీక్షకులు
- కట్టిపడేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు
- ఉర్రూతలూగించిన బతుకమ్మ పాటలు..కోలాటాలు
- ట్యాంక్‌బండ్‌పై సండే సందడే సందడి
- వైభవంగా ప్రజాపాలన ఏడాది విజయోత్సవాల వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇసుకేస్తే రాలనంత జనంతో ఆదివారం సంధ్యాసమయంలో ట్యాంక్‌బండ్ కిటకిటలాడి పోయింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ఇండియన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అజరు నేతృత్వంలో 9 సూర్యకిరణ్ విమానాలతో నిర్వహించిన ఎయిర్‌షో అదరహో అనిపించింది. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద వాయుసేన విన్యాసాల కార్యక్రమాన్ని, భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్న హెచ్‌ఎండీఏ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ట్యాంక్‌బండ్‌పై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సందర్శించారు. పిల్లాపాపలు..చిన్నాపెద్దా..అనే తేడా లేకుండా వైమానిక దళాలు ప్రదర్శించిన విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. విమానాలు తమ సమీపానికి వచ్చిన ప్రతిసారీ కేరింతలు కొడుతూ ఎంజారు చేశారు. తమ సెల్‌ఫోన్లలో బంధించారు. వాయుసేన విమానాల ప్రదర్శనతో వీక్షకులు కుటుంబ సమేతంగా సెల్ఫీలు తీసుకోవడం కనిపించింది. ఎయిర్‌షోలో విమానాలు 360 డిగ్రీల కోణంలో తిరగడం, ఫల్టీలు కొట్టడం, ఒకదానినొకటి క్రాస్ చేసుకోవడం, త్రివర్ణ పతాకాన్ని సూచించేలా మూడు రంగుల పొగను ఒక స్వీకెన్స్‌లో విడుదల చేయడం, లవ్ సింబల్, దాని మధ్యలో బాణం గుర్తును గీయడం లాంటి విన్యాసాలు అబ్బురపరిచాయి. 'మా ప్రదర్శనలూ వీక్షించండి' అన్నట్టుగా ఎయిర్‌షో జరుగుతున్న క్రమంలోనే పక్షులు కూడా గుంపులుగా

మిగతా 7లో..

# దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిద్దాం



7లో..

# ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? : కేసీఆర్



- విగ్రహ మార్పు మూరత్వం
- ఇలా మార్పులు చేసుకుంటూ పోతే ఎలా?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం మూరత్వమని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రశ్నించారు. రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. కేసీఆర్ మాట్లాడుతూ.. "ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాలకు రావాలి. అంశాలవారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి. రైతు బంధు తెచ్చిన ఉద్దేశం, ప్రయోజనాలు వివరించాలి. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. మూసీ, హైడ్రా విషయంలో ప్రభుత్వ వైఖరి, గురుకులాలు, విద్యారంగంలో వైఫల్యాలను ఎండగట్టాలి. నిర్బంధ పాలన గురించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎత్తి చూపాలి. ఫిబ్రవరి బహిరంగ సభలో సర్కారు వైఖరిని ఎండగడతాం. ఫిబ్రవరి తర్వాత పార్టీలో అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తాం. కమిటీల ఏర్పాటు తర్వాత సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది" అని కేసీఆర్ తెలిపారు.

# కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

- ధరణి కోసం కొత్త యాప్
- ఈనెల ఒకటి నుంచి ఎన్ఐసీకి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు
- గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం
- రోల్ మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం : మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సోమవారం నుంచి నిర్వహించబోయే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు దానికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకొచ్చామని చెప్పారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఏడాది కాలంగా పలు నిర్ణయాలు తీసుకుని,

మిగతా 7లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
09-12-2024



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



### అందజేసిన రాపర్తి సురేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు దేవమ్మ మరణించగా ఇట్టి సమాచారాన్ని తెలుసుకొని మానవతా దృక్పథంతో స్పందించి స్ఫూర్తి కళాశాల విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/- ఆర్థిక సహాయాన్ని దేవమ్మ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి గాలయ్య,రాసాల వేంకటేష్ సాగర్,ఉప్పల శ్రీను, జక్కిడి యాదిరెడ్డి,చిలువేరు శంకర్, నర్సిమ్మా,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సేవలను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయసలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రము లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆదివారం ఉచిత అంబులెన్స్ 108 సేవల వాహనం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ చేతుల మీదుగాప్రారంభించడంజరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కోటగిరి మండలాల అధ్యక్షులు పుప్పాల శంకర్ ,షాహిద్ హుస్సేన్ ,ఎయమ్సి చైర్మన్ గైక్వాడ్ హన్మంతు , మాజీ ఎంపిపి గంధపు పవన్ ,పోతంగల్ గ్రామ అధ్యక్షులు పుల్కంటి సాయిలు,ఎంపిటిసి మనోహర్,కేశ వీరేశం, మండల వివిధ అనుభంద సంస్థల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు నాయకులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## చేనేత జౌళి శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంను ఆలేరు పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ గారు ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమం గురించి అమలు చేసిన నేతన్నకు చేయూత, నేతన్న భీమా పథకాల గురించి వివరించడం జరిగింది. ఆలేరు నియోజకవర్గంలో 1870 నేత కార్మికులకు 16.19 కోట్లను, నేతన్న బీమా పథకం కింద 1.20 కోట్లను సంవత్సర కాలంలో అందజేయడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, ఆఫీసు సిబ్బంది, చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది.

## ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్కే బడేసాబ్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



ఐఎన్టియుసి ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా.జి సంజీవరెడ్డి ని హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్..అనంతరం జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి బడేసాబ్ తో మాట్లాడుతు మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి బలో పేతానికి కృషి చేయాలని కార్మికులు హక్కుల కోసం నిరంతరం శ్రమించాలని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా కృషి చేయాలని కోరారు...

## సికిలమెట్ల వివాహ వేడుకలో నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సికిలమెట్ల బాగత్-సునీత కూతురు వివాహానికి నారాయణపురం లో జైహింద్ ఫంక్షన్ లో హాజరై నూతన దంపతులు వేదశ్రీ- దత్తాత్రేయ లను ఆశీర్వదించినా నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, పున్న యాదగిరి మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఎండి హైమత్,సికిలమెట్ల శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిలువేరు దేవమ్మ మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం..

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు చిలువేరు దేవమ్మ శనివారం సాయంత్రం మృతి చెందారు. వారి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ.5,000లు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్య క్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు, రత్తపల్లి యాదయ్య, అంద యాదయ్య యాదవ్, జక్క రేవనపల్లి గోపాల్,మారగొని శంకర్ గౌడ్, చిలువేరు వెంకటేశం,చిలువేరు బిక్షపతి,చిలువేరు లింగస్వామి భూషణ్ ,పాల అంజయ్య,చిలువేరు నారయ్య,చిలువేరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న సూర్యాపేటలో అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె ఈ నెల 12న సూర్యాపేటలో జరిగే అవగాహన సదస్సుకు వేలదిగా తరలి రావాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్ల సైదులులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో నెల కొల్పుతున్న ఇథనాల్ కంపెనీ వలన ఏర్పడే వాయు కాలుష్యం, ఇతర దుష్పరిణామాలపై ప్రజల కు అవగాహన కలిగించడానికి జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఈరోజు శెట్టి గూడెం, అస్లాం తండ, గోల్ తండ, కూడలిలో ప్రజలతో మమేకమవుతు ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ మానవ అభివృద్ధికి ఏ కంపెనీ నెలకొల్ప బడిన వ్యతిరేకించాల్సిన అవసరం లేదని, కానీ రావి పహాడ్ గ్రామంలో నెలకొల్పబడే ఇథనాల్ కంపెనీ ప్రజల ప్రాణాలకు ఆటంకం కానుందని మానవ వినాశనానికి దోహదపడుతుందని తక్షణమే దీనిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనేక గ్రామాల పంటచేల మధ్య ఈ కంపెనీ ఏర్పాటు చేయడంతో అనేక రకాలుగా ప్రకృతి పరంగా ప్రజలు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో అనేక కంపెనీలు ఏర్పాటు చేసిన దాని నుండి వెలువడే వ్యర్థాలను, వాయు కాలుష్యాలను, జల కాలుష్యాలను నివారించడంలో పాలకులు, కంపెనీల యాజమాన్యాలు వైఫల్యం చెందాయని రూఢీ అయిందన్నారు. ప్రజాభిప్రాయాలకు సంబంధం లేకుండా మోడీ, గత కేసీఆర్ ప్రభుత్వంలు ఏక పక్షంగా ఎన్ఎం కె కంపెనీని ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. దీనిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు 12న సూర్యాపేట జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మట్టి నాగయ్య, పుల్లూరి వీరయ్య, పానుగంటి మల్లారెడ్డి, పాపిరెడ్డి, మంగ్య, మహేందర్, లాల్ సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలానికి అంబులెన్స్ కేటాయించాలి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, గతంలో చింతకాని మండల బిజెపి మండల నాయకులు కలిసి వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ కి వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు చింతకాని మండలానికి అంబులెన్స్ కేటాయించారు. కానీ కేటాయించిన అంబులెన్స్ ను వేరొక జిల్లాకి మరలిస్తున్నారని, చింతకాని మండలం అతి పెద్ద మండలం గ్రామాల సంఖ్య ఎక్కువ జనాభా రీత్యా చింతకాని మండలం అతి పెద్ద మండలంగా ఉంది. కావున చింతకాని మండలానికి కేటాయించిన అంబులెన్స్ ను యథావిధిగా ఉంచాలని, బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి అన్నారు. తక్షణమే అధికారులు ఈ విషయంపై స్పందించి చింతకాని మండలానికి అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్ కుమారుని అన్నప్రసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యల పుల్లయ్య, గురిజాల హనుమంతరావు,వేముల నరసయ్య, మంకెన రమేష్, గడ్డం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విషయంలో రాజకీయాలు చేయడం సమంజసం కాదు

### చందూరి హన్మాండ్లుబీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

తెలంగాణ తల్లీ విషయం లో కాంగ్రెస్ పార్టీ , బారాస పార్టీ లు తమ వ్యక్తిగత అభిప్రాయాల కోసం తెలంగాణ సమాజం అవమానపాలు చేయకూడదు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం బారాస తల్లీ అని కెసిఆర్ కుటుంబ సభ్యుల ముఖ కవళికలతో ఉందని ఇప్పుడు న్నటు వంటి సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు .ఇప్పుడేమో కేటీఆర్ కాంగ్రెస్ తల్లి అని సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల ముఖ కవళికలతో ఉందని ఆరోపిస్తున్నారు తలమీద కిరీటం తీసేసారు.ఆమె చెయ్యిని కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుగా మార్చేసారు. ఇంకో చేతిలో బతుకమ్మని తీసేసారు. అబరణాలు తీసేసారు.. తెలంగాణ ప్రజలు ఆలోచించుకోవాలి. తెలంగాణ తల్లిని ఇంత గోరంగాఅవమానిస్తున్నకాంగ్రెస్ పార్టీ వీళ్ళని చూస్తుంటే దేశంలో అధికారంలోకి వస్తే భారత మాత పరిస్థితి ఏంటో తల్చుకుంటుంటేనే ఎలానో ఉంది.భారత మాత ఎవరు అని మాట్లాడిన వాళ్ళకి ఇంకా భారత మాత విలువ, తెలంగాణ తల్లి విలువ ఎం తెలుస్తుంది విల్లకి ప్రజలు సరి అయిన బుద్ధి చెప్తారు అని కోరుకుంటున్నాను ప్రభుత్వాలు మారినప్పుడల్లా నా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చుకుంటూ పోతే తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతింటుంది. తెలంగాణ అమరవీరుల ఆత్మగోషిస్తుంది. తెలంగాణ కోసం సబండ వర్గాలు చేసిన ఉద్యమానికి అర్థం ఏముంటుంది ?ఒక్కోడు ఏమో బంగారు తెలంగాణ అని నాశనం చేసిండు...2023 వరకుఇంకొడు ఏమో అసలు తెలంగాణ తల్లికి బంగారమే లేకుండా చేసిండు.ఇపుడు నుండి ఇంకెన్ని చూడాలో ఏమో ఇలాంటివి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో చర్చలు జరిపిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలి డిమాండ్ చేస్తున్నాను అని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కోనాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన బాన్సువాడ డివిజన్ దళిత సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ మండలం లోని కోనాపూర్ గ్రామంలో నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ పనులను కోనాపూర్ గ్రామ పెద్ద మనుషులు, కోనాపూర్ మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, గాండ్ల భాగయ్య తో కలిసి నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించిన కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహులు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ బేగరి సాయిలు, అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు ,అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షులు శివయ్య, డివిజన్ దళిత సంగం నాయకులు, అనంతరం దళితుల కుల సంగం మీటింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో దేశాయ్ పేట్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు న్యాల కంటి గంగాధర్,కోనాపూర్ అంబేద్కర్ సంఘ సభ్యులు గైని రాములు, బేగరి పాపయ్య, గైని చిన్న సాయిలు, బేగరి వినోద్, బేగరి సంతోష్, గైని గంగాధర్, బేగరి రాములు ,అరుణ్, తదితరులు, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండలం మేడిపల్లి గ్రామ నివాసి మాజీ వార్డు మెంబర్ లాకవాత్ ఆనంద్ అన్న లకావత్ సంతోష్ - జమున లకూతురు సంధ్య - శ్రీకాంత్ ల వివాహానికి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ కార్యక్రమంలో చందూర్మండలప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## హైవే పై రోడ్డు ప్రమాదం..తల్లి,కొడుకు మృతి..





టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకు మృతి చెందిన ఘటన 44వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే..బాన్సువాడ లోని టీచర్స్ కాలనీకి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం కారులో హైదరాబాద్కు బయలుదేరి వెళ్లారు. కాగా భిక్కనూరు మండలంలోని చర్చి గేటు వద్దకు చేరుకోగానే లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది .ఈ ప్రమాదంలో తల్లి లక్ష్మీ (50), కుమారుడు అక్షయ్ (24 )మృతి చెందారు. రాజేశ్వర్ రెడ్డి, భూమవ్వ లకు తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. బిక్కనూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

TIMES OF VARTHA (09-12-2024)MAA_times of varha main (13-2).qxd 12/9/2024 6:45 AM Page 3



# బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






జిల్లాలో పారిశ్రామిక కార్మికులు ఒక పక్క, స్కీం వర్కర్స్ అసంఘటిత కార్మికులు మరో పక్క లక్షల సంఖ్యలో ఉన్నారని, వీరందరి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి కార్మికుల సంసిద్ధతను బట్టి పోరాటాలను చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. వి. రమ అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉన్న కార్మిక వర్గం తమ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నారని, ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు సంవత్సరం కాలం లోనే ఏ ఒక్క సమస్య పరిష్కరించలేని ప్రభుత్వంగా ఉన్నందున కొన్ని రంగాల కార్మికుల్లో అసంతృప్తి తీవ్రత పెరుగుతూ, అనివార్యమైతే సమ్మె లోకి కూడా వెళ్ళడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. మరి కొన్ని రంగాల్లో ఇప్పుడిప్పుడే అసంతృప్తి మొదలైందని అన్నారు. స్కీం వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, అరకొర వేతనాలతో పని చేస్తున్నారని, పని భారం రోజు రోజుకి పెరుగుతున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 26 రోజుల పని ఇవ్వడం లేదని, నామ మాత్రపు వేతనాలు ఇస్తున్నారని అన్నారు. కనీసమైన గుర్తింపు కార్డ్ లు, ప్రమాద భీమా ఇతర ఏ సౌకర్యాలు అమలు జరగడం లేదని అన్నారు. కేంద్ర,రాష్ట్ర పాలక వర్గాలు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచుతున్నారని, ధరల భారం లో కార్మికులు బతకలేని పరిస్థితి వచ్చిందన్నారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్ ఉంచుతున్నారని, దీనికి ఉదాహరణే గ్రామ పంచాయతీ కార్మికులకు 6 నెలల నుంచి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గ్రామ పంచాయతీ రంగంలో మల్టి పర్పస్ విధానం వచ్చిన తర్వాత కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారన మల్టి పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని,మహిళా కార్మికులపై లైంగిక వేదింపులు జరుగుతున్నాయని అన్నారు. కార్మికులపై వేధింపులు కూడా పెరుగుతున్నాయి. కార్మికులకు ఎన్నికలకు ముందిచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ఇప్పటికైనా హామీల అమలుకు ప్రభుత్వం పూనుకోవాలని లేని యెడల మిలిటెంట్ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. రోజు రోజుకి కార్మికుల సమస్యలు పెరుగుతున్న నేపథ్యం లో జిల్లాలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత మన సీఐటీయూ పైననే ఉన్నదన్నారు. నిరంతరం కార్మికులను అంటిపెట్టుకుని పని చేయాలని, సమస్యలకు ప్రభుత్వ విధానాలను ముడి పెట్టి కార్మికులకు అర్థమయ్యేలా చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్, కోశాధికారి స్వర్ణ, ఉపాధ్యక్షులు నన్నేసాబ్, మోహన్, కటారి రాములు, గణేష్, సుకన్య, రేణుక, వాణి, గంగాధర్, మధ్యాహ్నం భోజనం కార్మికులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే ను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 17న నిర్వహించనున్న పెన్షనర్స్ డే ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు పిలుపునిచ్చారు. జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా నిజామాబాద్ లోని న్యూ అంబేద్కర్ భవన్ లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు తెలిపారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ డే సందర్భంగా రెండు రోజులపాటు ఆటల పోటీలను రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెన్షన్ అనేది ప్రాథమిక హక్కుగా గుర్తించిన దినంగా డిసెంబర్ 17న దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పెన్షన్ అనేది ప్రమాదంలో పడిందని, దానిని కాపాడుకోవడం కోసం పునర్ అంకితం అవటం కోసం ఈ కార్యక్రమాన్ని నిజామాబాదులో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వివరించారు. రిటైర్డ్ ఉద్యోగులందరూ డిసెంబర్ 17 న్యూ అంబేద్కర్ భవన్ కు ఉదయం 10:30 గంటలకు హాజరు కావాల్సిందిగా, సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, జాతీయ రాష్ట్ర పెన్షనర్స్ యూనియన్ నాయకులు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు.

## చలో అసెంబ్లీని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యారంగ సమస్యల పరిష్కారానికై పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఈనెల 10న జరగబోయే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి డి ఎస్ యు నాయకుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.ఆర్.భవన్ నీలం రామచంద్రయ్య భవన్ కోటగల్లి ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్లతో ఈనెల 10వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీ.జీ, డిగ్రీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో అసంపూర్ణ భవన నిర్మాణాలు, గురుకుల సంక్షేమ వసతి గృహాలకు సొంత భవన నిర్మాణాలు పూర్తి చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తున్న కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని నూతన జేఎన్టీయూ సబ్ క్యాంపస్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్. అనిల్ కుమార్, జిల్లా నాయకులు మహిపాల్, నసిర్, రేహాన్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్మరణ సభలో సిపిఐ నేరడ గ్రామ శాఖ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోటు ప్రసాద్ కి ఖమ్మంలో మమత మెడికల్ ఎస్ఆర్ కాలేజీలో జరిగే సంస్మరణ సభకు వెళ్తున్న చింతకాని మండలం సిపిఐ నేరడ గ్రామ శాఖ

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఆదివారం నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు . ఆయన వెంట జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు విట్టల్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

## బీర్కూర్ ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించిన మాజీ ఎంపీటీసీ కుమ్మరి నారాయణ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, డైరెక్టర్లు పసుపుల సాయిలు, ఇగ్బాల్ లను ఆదివారం నస్రుల్లాబాద్ మండలం దుర్గి గ్రామానికి చెందిన మాజీఎంపీటీసీకుమ్మరినారాయణ శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. మార్కెట్ కమిటీ పాలకవర్గంలోస్థానంసంపాదించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## రేపు జిల్లా స్థాయి కార్యాశాల, బహుమతుల ప్రధానోత్సవం

### బాల సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 10న విద్యార్థులకు జిల్లా స్థాయి కార్యశాల, బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు తెలిపారు. ఆదివారం నగరంలోని బాల్ భవన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ.., గత నెలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు వచన కవిత రచన పోటీలు నిర్వహించినామని తెలిపారు. " నేను నా బాల్యం" అనే అంశం పై నిర్వహించిన ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 26 పాఠశాలల నుంచి సుమారు 145 మంది విద్యార్థులు తమ తమ కవితల్ని పంపినారన్నారు. వచ్చిన ఈ కవితలలో పది ఉత్తమ కవితా బహుమతులను గెలుచుకున్నాయని, అలాగే మరొక ఇరవై ప్రత్యేక ప్రశంసా బహుమతులను గెలుచుకున్నాయని వారు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో, స్థానిక బాలభవన్లో మంగళవారం బహుమతుల ప్రదానోత్సవం జరగనుంది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ వేదిక కథా రచన, కవితా రచన మీద కార్యశాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రముఖ బాలసాహితీ వేత్తలైన డాక్టర్ బి. ఆర్. శర్మ కథా రచన మెలకువలను, గరిపల్లి అశోక్ కవితా రచన మెలకువలను విద్యార్థులకు వివరించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు బాల్ భవన్ కేంద్రంగా ప్రారంభమయ్యే ఈ సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. విజేతలైన విద్యార్థులకు జ్ఞాపికలను, సర్టిఫికెట్లను, పుస్తకాలను బహుమతులుగా అందించనున్నామని వారు తెలిపారు. బాల సాహిత్య అభిమానులంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇందూరు బాల సాహిత్య వేదిక మహిళా కార్యదర్శి డాక్టర్ శారద, కోశాధికారి చింతల శ్రీనివాస్ గుప్త, కార్యదర్శులు వసంత లక్ష్మణ్, కందకుర్తి ఆనంద్ పాల్గొన్నారు.

## సంచార జాతుల వారికి రాజకీయాల్లో అవకాశం కల్పించాలి




### సంచార జాతుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు తిపిరిశెట్టి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సంచార జాతుల వారికి రాజకీయాల్లో అవకాశం కల్పించాలని సంచార జాతుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు టిప్రిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘము అధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆర్. నగేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ తిపిరిశెట్టి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగజోగి శ్రీనివాస్ హాజరయ్యారు .ఈ సందర్భంగా మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి తిపిరిశెట్టి శ్రీనివాస్, సింగజోగి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో సంచార జాతులకు రాజకీయ అవకాశం లేకుండా పోయిందని, రాజ్యాంగంలో వీరుకి రిజర్వేషన్స్ లేక ఇలా జరుగుతుందని వాపోయారు. రాష్ట్ర రాజకీయ పార్టీలు కూడా వీరిని పట్టించుకోవడం లేదని సహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచార జాతి కులాలు బిసిల్లో 52 ఎస్సి ల్లో 10 ఎస్టీ ల్లో 4 కులాలు ఉన్నాయని, ఇవి జనాభా ప్రకారం బిసిల్లో 12%, ఎస్సి ల్లో 20 %, ఎస్ టీ ల్లో 10% ఉన్నారని వారు వివరించారు. ఐనా వీరిని పట్టించుకున్న నాధుడే లేడని తెలిపారు. ఈ జాతి ప్రజలను పైన తెలిపిన సామాజిక వర్గాల్లో ప్రత్యేక గ్రూప్ చేసి ప్రత్యేక రిజర్వేషన్స్ కలిపించి అన్ని రంగాల్లో వేరు వేరుగా 10% రిజర్వేషన్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం రాష్ట్రములో 6 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్న సందర్భంగా మా సంచార జాతి బిడ్డలకు ప్రత్యేకంగా ఒక సిటు కేటాయించి గెలుపు కోసం అధికార పార్టీ కృషి చేయాలని వారు ప్రతిపాదించారు. మా సంచార సామజిక వర్గాల నుంచి విద్యా వేత్త మధనం గంగాధర్ తన ఉద్యోగ జీవితం త్యాగం చేసి ప్రజా సేవ కోసం ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్నారని, వారికి అధికార పార్టీ సపోర్ట్ చేయాలనీ సంచార జాతుల సంఘం ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. మా సామజిక వర్గం నేతకు రాజకీయ అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అలాగే రాష్ట్ర సంచార జాతి బిడ్డలు మన సపోర్ట్ గా ఉండాలని ఈ సందర్భంగా అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సంచార జాతి కులాల నాయకులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
09-12-2024



# సీఎంతో సన్నిహితంగా ఉంటూ అభివృద్ధి కోసం మార్గాలు వెతకాలి

**విమర్శలపై ప్రతి విమర్శలతో అభివృద్ధి అసాధ్యమే**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో భస్మాసుర హస్తం ఎక్కడ కనిపించింది..?**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ వివరించాలి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన శంకుస్థాపన పనులను నేనే చేశానని చెప్పుకోవడం విడ్డూరం**

**"వన్ టైం వండర్" లా గెలిచిన అర్బన్ ఎమ్మెల్యేకు పాలన ఏం తెలుసు..?**

**గత ప్రభుత్వ రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని ప్రజలకు తెలుసు**

**కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, స్థానిక ఎంపీగా అరవింద్ ఉన్నా స్మార్ట్ సిటీ ఎందుకు తీసుకురాలేదు..?**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారు**

**నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ముఖ్యమంత్రితో సన్నితంగా ఉంటూ అభివృద్ధి కోసం మార్గాలు వెతకాలని, అనవసరంగా విమర్శించడం తగదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అంచలంచలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పాలనపై జనాలు హర్షం వ్యక్తం చేస్తుండగా భస్మాసుర హస్తం కనిపిస్తుంది అంటున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త సమగ్రంగా వివరించాలని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలను జీర్ణించుకోలేక నగరంలో ర్యాలీ నిర్వహించి దుష్ప్రచారం చేస్తున్న దండాల సూర్యనారాయణ వ్యాఖ్యలపై నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా ప్రజా పాలన చూస్తుంటే బసమాసుర హస్తం లాగా ఉంది అని వాక్యాలు చేసిన దన్పాల్ సూర్యనారాయణకు ఎక్కడ ప్రజా పాలనలో బసమాసుర హస్తం కనబడిందో వివరించాలని సవాల్ చేశారు. గత ఎన్నికల్లో "వన్ టైం వండర్'లా ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ధన్పాల్ సూర్యనారాయణ అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల మేరకు అధికారంలోకి రాగానే దాదాపు 80% హామీలను అమలు చేయడం జరిగిందని, అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం, అదేవిధంగా రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఇవన్నీ సమర్థవంతంగా అమలవుతున్న సందర్భాన్ని ఆయన వివరించారు. ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని, గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన రాక్షస పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందని, గతంలో టిఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పుకు వడ్డీలు కడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ధన్పాల్ సూర్యనారాయణ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహితంగా ఉండి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి నిధులు తీసుకు రావాలి కానీ నిత్యం ప్రభుత్వాన్ని పై విమర్శలు చేస్తూ ఉంటే అభివృద్ధి జరగదని, అభివృద్ధిపై దన్పాల్ సూర్యనారాయణ దృష్టి పెట్టాలని కేశ వేణు హితవు పలికారు. మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే మీకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా సేవల అధ్యక్షుడు సంతోష్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, దాత్రిక భాస్కర్, ముష్మ పటేల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు నిఖిల్ రెడ్డి, హరీష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ల పేరుతో సెలవు దినాల్లో మొరం తరలింపు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మొరం మాఫియా,రియల్ ఎస్టేట్ వ్యాపారుల కనుసన్నల్లో గుట్టలు, కొండలను తవ్వేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరిట ముసుగు కప్పి మొరం దందాకు దర్జాగా తెరలేపుతున్నారు. ప్రకృతి సంపద హరించుకుపోతున్నా.. ప్రశ్నించాల్సిన అధికారులు, అడ్డుకోవాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తోంది. గుట్టల మాయం వెనక రెవెన్యూ అధికారుల పాత్ర కీలకంగా మారింది.రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే బహిరంగంగా గుట్టలను తవ్వేస్తున్నారు. పని దినాలు, సెలవు దినాలు అనే తేడా లేకుండా మొరం తవ్వకాలు జరుపుతూ రవాణా చేస్తున్నారు.ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీఫారం, వడ్డేపల్లి గ్రామాల శివారులో మొరం దందా కొనసాగుతోంది.అయితే మొరం తరలింపు మాత్రం ఆదివారాల్లో అనుమతులు ఉండవు. కానీ గత మూడు వారాలుగా ఆదివారాల్లో సైతం మొరం తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.ఈ విషయమై తహసీల్దార్ ను వివరణ కోరేందుకు ఫోన్ లో సంప్రదించగా అందుబాటులో లేకుండా పోయారు. అయితే ఇదంతా సంబంధిత అధికారులు అండదండలతోనే కొనసాగుతుందని పలువురు పేర్కొంటున్నారు.రెవెన్యూ అధికారులకు తెలియకుండా సెలవు రోజుల్లో మొరం తరలింపు ఉండదని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణాల కోసం తమకు మొరం కావాలంటే సవాలక్ష కొర్రీలు పెట్టె అధికారులు ఇలాంటి అక్రమార్కులకు మాత్రం అడ్డు చెప్పడంలేదు.ఇక ఒక్క టిప్పర్ మొరం కావాలంటే 4వేలకు పైమాటే అని పలువురు పేర్కొంటున్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు శాన్వి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సాన్వి రెడ్డి ఎంపికైం ది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జ్యూడ్స్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న శాన్వి రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయిలో, అదేవిధంగా రాష్ట్రస్థాయిలోనూ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించింది తెలంగాణ రాష్ట్ర అండర్ 14 బాలికల కబడ్డి జట్టులో చోటు సాధించింది. దీంతో ఈనెల 9 నుంచి 12 వరకు మహారాష్ట్రలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనుంది.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్‌కు జడ్పీహెచ్ఎస్ గుత్ప విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ కు గుత్ప జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి. కవిత తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడ పోటీల్లో భాగంగా ఇటీవల తిర్మన్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన అండర్ 14 జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో గుత్ప జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో భాగంగా బాలికల విభాగంలో శ్రీ వర్ష, బాలుర విభాగంలో హర్షిత్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి జిల్లా జట్టులో చోటు సాధించారు. దీంతో ఈనెల 9 నుంచి 11 వరకు కరీంనగర్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దృపత్ కుమార్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను, అదేవిధంగా విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ కవితను ప్రత్యేకంగా అభినందించారు.

## జనసేన రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్‌కు ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ ప్రైవేట్ ఫంక్షన్ కు ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్, ఆదిలాబాద్ జిల్లా నాయకులు, పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయా రమేష్ లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో సమావేశమై, పలు విషయాలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి, పార్టీని జనంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా వచ్చే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ తదితర ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ఆర్గనైజింగ్ కార్యదర్శి సిద్దు, జిల్లా నాయకులు నల్లతీగల మహేష్, ఆవుల శ్రావణ్, అసది సురేష్, మజీద్, జగన్‌లు పాల్గొన్నారు.



# తమ జీవితాలను తామే పరిష్కరించుకునేందుకు ఎమ్మెల్సీ బరిలో

**ప్రైవేటు విద్యా రంగ వ్యవస్థలోని సమస్యల కోసం నిరంతర పోరాటాలు చేస్తాం**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యారంగ వ్యవస్థలో ప్రైవేటు యాజమాన్యాల, ప్రైవేటు విద్యా వ్యవస్థలో ఎన్నో సమస్యలు ముడిపడి ఉన్నాయని వాటిని తమ వ్యక్తిగత సమస్యలుగా భావిస్తూ వాటిని పరిష్కరించుకునేం దుకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో పోటీ చేసేందుకు సిద్ధమయ్యానని ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య. తెలంగాణ లెక్చరర్ల ఫోరం రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోదావరిఖనికి చెందిన పోకల నాగయ్య నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలపై గత 18 సంవత్సరాల నుంచి నిరంతరం పోరాటం చేస్తున్నా మని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ప్రైవేటు యాజమాన్యాల, అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయ బోధనేతర సిబ్బంది పరిస్థితి దయనీయంగా మారిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో ఉన్న ఏ రాజకీయ పార్టీలు ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కుటుంబాలు విచ్ఛిన్నమైన సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు. అందుకే ఎటువంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రైవేటు యాజమాన్యాల నిర్వహణ తీరు, అందులో పని చేస్తున్న సిబ్బంది స్థితిగతులను గుర్తించి ఎమ్మెల్సీగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు అందరి మద్దతుతో బరిలో నిలుస్తున్నానని, తప్పకుండా అందరూ ఆదరించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని వేడుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, టిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రాజు, టిఎల్ఎఫ్ నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడు గజానంద్, టిఎల్ఎఫ్ జిల్లా నాయకులు నవీన్, శ్రీకాంత్, మురళి, విజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నీలా లో ఉచిత వైద్య శిబిరం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







లక్ష్మీప్రియ హాస్పిటల్, సూర్య ఆరోగ్య సంస్థ డియర్ ట్రేడర్స్ వారి సహకారంతో ఆదివారం రెంజల్ మండలం నీల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సంతోష్,డాక్టర్ చైతన్య ఆప్తమెట్రిస్ట్ శ్రీకాంత్ పాల్గొని రోగులకు ఉచిత పరీక్ష నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈశిబిరం ద్వారా 170 మంది వ్యాధిగ్రస్తులు లబ్ధి పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలోదయాకర్ రెడ్డి, ఎజాస్ హైమద్,సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాజేంద్ర కుమార్ విక్రమ్,వినోద్,లక్ష్మీ ప్రియ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్,షాహీ,యూత్ సభ్యులు సద్దాం హైమద్, మెహారాజ్, సోను,తహ,ముసెఫ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఆదివారం ప్రకటనలో సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరిధాన్యం కొనుగోల కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 14 కోట్ల 31లక్షల రూపాయల నగదును సంబంధిత 936 రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 315 కొనుగోలు కేంద్రాలతో 13380.200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 2023.080 మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం ఉందని, జిల్లాలో 14 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.

## విద్యుత్ ఘాతంతో నూతన వధువు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యుత్ ఘాతంతో పెళ్లయిన ఐదు రోజులకే నూతన వధువు మృతిచెందిన సంఘటన ఆదివారం జిల్లాలోని నెన్నెల మండలంలో చోటుచేసుకుంది. నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నెన్నెల మండలం మారెమ్మ వాడకు చెందిన జంబి చీకటి చిన్న కుమార్తె జంబి స్వప్న వివాహం డిసెంబర్ 4, 2024న నెన్నెల మండలం పోచమ్మ వాడకు చెందిన పల్ల సిద్దుతో బెల్లంపల్లి పట్టణంలోని శివాలయంలో పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిగింది. వివాహ అనంతరం స్వప్న అతని భర్త సిద్దుతో కలిసి జీవిస్తుంది. ఆదివారం స్వప్న స్నానం చేయడానికి బకెట్లో నీళ్ళు నింపి, అందులో వాటర్ హీటర్ పెట్టి, కొద్దిసేపటికి నీళ్లు వేడి అయ్యాయని అనుకోని, విద్యుత్ లేదు అని భ్రమించి, వాటర్ హీటర్ ను చేత్తో పట్టుకొని తీయడానికి ప్రయత్నించగా, ఆ సమయంలోనే విద్యుత్ ఉండటంతో స్వప్నకి విద్యుత్ షాక్ తగిలింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఈ మేరకు మృతురాలి తండ్రి జంబి చీకటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మల్లేష్ కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శాంతి నగర్ గ్రామానికి చెందిన సునార్కర్ మల్లేష్ గత 5 నెలల క్రితం ప్రమాదవశాత్తు గాయపడి, పేదరికంతో బాధపడుతున్న మల్లేష్ కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. శాంతి నగర్ లోని మల్లేష్ స్వగృహంలో ఆదివారం సేవా సమితి ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆటో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, మల్లేష్ గత 5 నెలల క్రితం ప్రమాదవశాత్తు మెడ నరాలకు దెబ్బ తగలడంతో కాలు, చెయ్యి వెన్నుపూసకు గాయాలు కావడంతో అతని కుటుంబం పేదరికంతో జీవనం కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గుడికందుల ఓదెలు మల్లేష్ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం వెయ్యి రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నజర్ దుర్గం రవి, సూరం శ్రీనివాస్, బుక్కల సంతోష్, చప్పరి లచ్చన్న, కొత్తపల్లి రాజు, సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, దుర్గం రవి, బొల్లు రవి, కొప్పుల సంజీవ్, ఈదులపురం రాజు, ఎలవందుల శ్రీనివాస్, భూపాలు చంద్రన్న, సట్టు నారాయణ, రాసకట్ల దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 09-12-2024



## గడప గడపకు కాంగ్రెస్ నినాదం..



### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎంతో ఉత్సాహంగా పనిచేస్తున్నామని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత రెండు రోజులుగా కార్యకర్తలు, నాయకులు బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడలో ఇంటింటికి తిరిగినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవిధంగా అయితే పనిచేశమో అదేవిధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల్లోనే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో సైతం ఒక ఊపును ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, మధు మోహన్, బందిగా బాలనర్సింహ గజనంద్ శేఖర్, జెల్లా శివ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన సింగరేణి కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రంలో రహీం బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్లా రహీం ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు పొన్నాల కిరణ్, కారం రాకేష్, ఎం లక్ష్మణ్, క్రాంతి లు ఆదివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి మూడు నెలలకోసారి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, గర్భిణీ స్త్రీల ప్రాణ రక్షణ కొరకు అమూల్యమైన రక్తాన్ని రక్తదానం చేయించడంతోపాటు, మిత్రులకు, సమాజానికి ప్రతి వ్యక్తికి రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు సేవలను అభినందిస్తూ, బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ మాధవి, టెక్నీషియన్ సుజాత లు పాల్గొన్నారు.

## బహుజన జ్ఞాన జాతరను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామంలో నిర్వహించు 5వ బహుజన జ్ఞాన జాతరకు ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్ఞాన జాతర వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనవరి 1,1818న మూడు రోజుల భీమా కోరేగం యుద్ధంలో విజయం పొంది ఎంతో స్ఫూర్తినిచ్చిన రోజును శౌర్య దివాస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. అదే రోజు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే దంపతులు మొట్టమొదటిసారిగా మహిళల కోసం విద్యాలయం ప్రారంభించి, విద్యను ప్రాతినిధ్య హక్కుగా ప్రకటించారని, జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించి, బోరంపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాలు నుంచి బహుజనల జ్ఞాన జాతరను నిర్వహిస్తున్నామన్నారు. జాతరకు భీమా కోరేగం స్థూపం రూపకర్త గోమాస సారయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గోమాస రాజసమ్మలు, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి దాగం వొలి హైదర్, ప్రచార కార్యదర్శి గోమాస రాజబాపు, కమిటీ సభ్యులు జాడి రాజసమ్మలు, దుర్గం తిరుమలరాజు, జాడి తిరుపతి, గణేష్, మధుకర్, దుర్గం సుష్మ, గోమాస సందీప్, కొండగుర్ల రజనీకాంత్, సమత సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్ధార్థ్ రాంమూర్తి, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, తెలంగాణ నేతకాని మహార్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ఎల్లయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దూర్కె మోహన్, నేతకాని సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి, బొడ్డెంకి చందు, బోస్, కనకరాజు, జయరాజు, ఎంపీపీ రాజమల్లు, కుమ్మరి మల్లయ్య లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు కోచ్‌గా ఫిజికల్ డైరెక్టర్ అనురాధ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్న తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టుకు ఫిసికల్ డైరెక్టర్ అనురాధ కోచ్ గా వ్యవహరించనున్నట్లు ఉత్తర్వు జారీ అయ్యాయి. నిజామాబాద్ జిల్లా లోని సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అనురాధ ప్రస్తుతం మాక్లూర్ మండలంలోని అమ్రాద్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఈనెల 10 నుంచి 12 వరకు మహారాష్ట్రలో నిర్వహించనున్న 68వ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్న తెలంగాణ రాష్ట్ర అండర్ 14 బాలికల జట్టుకు అనురాధ శిక్షకులుగా వ్యవహరించనున్నారు.

## అమృత్ పథకం నిధుల క్రింద

# 25.58 కోట్లు అభివృద్ధి పనుల శంకుస్థాపన

- దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం
- మహిళా సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం
- అబ్బాయిపాలెం లో అంగన్వాడీ మోడల్ కేంద్రం ప్రారంభం, యూనిఫాంల పంపిణీ
- 25 ఎకరాలలో సుమారు 125 కోట్లతో వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయంకు శంకుస్థాపన
- పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ,మహిళా సాధికారిత, 6 గ్యారంటీల అమలు చేస్తున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, లతో కలిసి మరిపెడ మండలం కేంద్రంలో అమృత్ పథకం నిధుల క్రింద, అంచనా రూ. 25.58 కోట్లు, మహిళ సాధికారిక ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం, మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ అంచనా ఐదు లక్షలు, అబ్బాయపాలెం లో అంగన్వాడి మోడల్ కేంద్రం ప్రారంభం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం, కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ,రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకు 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల లోపే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5 లక్షల రుణం సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒకరికి సొంతింటి కలను సాకారం సహకారం చేస్తుందని అందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఐటీడీఏ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పేద కుటుంబంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థినీ విద్యార్థుల కు కార్పొరేట్ స్థాయిలో విద్యా బోధనలు అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని అందులో భాగంగానే ఈరోజు కందికొండ గ్రామంలో సుమారు 125 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో పాఠశాలల సముదాయం నిర్మించడం జరుగుతుందని అన్నారు. సర్వ మతాలు, కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుంది అన్నారు.రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాల అమలు చేస్తుదన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మాచారి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## “ఆరోగ్యమే మహాభాగ్యం”

### ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి. బి. కృష్ణమూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నేటి రోజుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకుంటే మనము అన్నింటిని కాపాడుకున్నట్టేనని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి. బీ. కృష్ణమూర్తి సూచించారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గొట్టుముక్కల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు ఏర్పాటు చేశారు. క్లబ్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఆరోగ్యానికి సంబంధించిన మటుకు వివిధ సేవలు చేయటంలో రోటరీ ఎల్లప్పుడు ముందుంటున్నది, దీనిలో భాగంగానే మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సౌజన్యంతో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ద్వారా దాదాపు 175 మంది ప్రజలు సద్వినియోగం చేసుకోవడం శుభపరిణామన్నారు . హైదరాబాద్ నుంచి విచ్చేసిన డాక్టర్ల బృందం గ్రామ ప్రజలకు చికిత్స చేసి అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నేత్ర వైద్య నీపుణులు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పి. బి. కృష్ణమూర్తి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనంలో ప్రతి మనిషి ప్రతి ఆరు నెలలకు ఒకసారి తన ఆరోగ్యం పరీక్షలను చేసుకోవాలని, దిన దినాన అనేక రకాల వైరస్ల కారణంగా వ్యాధులు వ్యాపిస్తున్నాయని, వాటి నుంచి దూరంగా ఉండడానికి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కొనియాడారు. నేటి జీవనంలో ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇటువంటి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు జి. రామకృష్ణ, జుగల్ సోనీ, పర్శి రాజేశ్వర్, బిరెల్లి నర్సింగరావు, రాజ్ కుమార్ సుబేదార్, ఇన్గు రాజేశ్వర్, శ్రీరామ్ సోనీ, ధన్పాల్ శ్రీనివాస్ తదితరులతోపాటు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిరుద్, డాక్టర్ ముఖేష్, డాక్టర్ రమ్య, డాక్టర్ అఫ్రిన్, వారి సహచర బృందంతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ సాహిత్య అస్తిత్వానికి కార్యాచరణ

### తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



తెలంగాణ అస్తిత్వ సాహిత్యం - వర్తమాన సందర్భం అనే అంశాన్ని తెలంగాణ రచయితల సంఘం పదేండ్ల సాహిత్య సభల సందర్భంగా ఎంచుకోవడం అభినందనీయమని, మేధావులంతా మేథోమథనం చేసి తెలంగాణ అస్తిత్వానికి కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ రచయితల సంఘం 10 ఏళ్ల సాహిత్య సభలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాలు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, నిఖిలేశ్వర్, డాక్టర్ నాళేశ్వరం శంకరం, వేణుగోపాల్, కందుకూరు శ్రీరాములు, జీ. నరసింహ స్వామి, డాక్టర్ వి. శంకర్, ముత్తిగారి కవిత తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
09-12-2024



# కవి ఎప్పుడు ప్రజల పక్షమే

**హరిదా మహాసభలో ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి**

**వైభవంగా సరస్వతీరాజ్ పురస్కారాల ప్రదానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

కవులు రచయితలు ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటారని... పాలకులు దారి తప్పినప్పుడు ప్రశ్నిస్తారని ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. సరస్వతీ రాజ్ హరిదా తెలంగాణ విశిష్ట స్థాయి సాహిత్య పురస్కారం తనకు ప్రకటించడం వల్ల ఎంతో ఆనందం కలిగిందని, దానితో పాటు బాధ్యత పెరిగిందని అభివర్ణించారు. నవ్యభారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో జరిగిన హరిదా రచయితల సంఘం ఆరవ మహాసభలో ఆయన మాట్లాడారు. తెలుగు సాహిత్యంలో ఎంతో కృషి చేసిన డాక్టర్ సామల సదాశివ, నందిని సిద్ధారెడ్డి, ఆచార్య ఎన్. గోపి వంటి ప్రముఖులు ఐదుగురు ప్రతిభామూర్తులకు ఈ అవార్డు అందజేశారని, ఆరవ వ్యక్తిగా తనకు అందించడం అంటే నా కృషి పట్ల, నా బాధ్యత పట్ల నిజామాబాద్ సాహిత్య లోకానికి ఉన్న నమ్మకం అని తాను నమ్ముతున్నానన్నారు. రాష్ట్ర సాహిత్య చరిత్రలో నిజామాబాద్ వేదికగా హరిదా చేస్తున్న కృషి, సరస్వతి రాజ్ అవార్డుల ప్రదానం సాహిత్యకారులకు వెన్నుదన్నుగా ఉంటున్నాయని అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ఘనపురం దేవేందర్ తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్భవించిన హరిదా రచయితల సంఘం పోరాటాలకు పదును పెట్టిందని, ఘనమైన తెలంగాణ వారసత్వాన్ని అందిపుచ్చుకొని సాహిత్య రంగంలో పని చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తెలుగు సాహిత్యకారులకు ఘనమైన వేదికగా పురోగతి సాధించిందని తెలిపారు.



కార్యక్రమంలో కీలక ప్రసంగం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ కవితా సృజనలో, విమర్శ రచనలో, రూబాయిల రూపకల్పనలో, అపురూప అనువాదాలతో, ఏడు కోలల బాయి అని ఎన్నికల శతకంతో తెలుగు సాహిత్య రంగంలో తెలంగాణ వీరుడిగా ఏనుగు నరసింహారెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. హరిదా వారిని గౌరవించడం సముచితం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ సాహిత్య కారులు సమాజానికి చేస్తున్న సేవ గొప్పదని, మొత్తం సాహిత్యకారుల కోసం ఒక ప్రత్యేకంగా రోజును ప్రకటించి పండగలాగా జరపాలని సూచించారు. తనకు అవకాశం ఇస్తే జిల్లా సాహితీవేత్తల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తానని తెలిపారు. సరస్వతి రాజ్ పురస్కార ప్రదాత క్యాతం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో జీవితాలు ఎలా ఉజ్వలమవుతాయో తమ తల్లిదండ్రులు నేర్పారని అందుకే ఈ స్థాయిలో ఉన్నామని అందుకే తాము సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ భాషలో కవితా రచన పోటీలు నిర్వహిస్తామని, తెలుగు మాండలికాలలో రాసిన కథా సంపుటాలకు పోటీలకు ఆహ్వానించి నగదు ప్రోత్సాహకాలను అందిస్తామని భవిష్యత్ కార్యాచరణ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న పంచ రెడ్డి లక్ష్మణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ, తెలంగాణలో సాహిత్య వికాసంలో హరిదా రచయితల సంఘం పాత్ర గణనీయమన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఇందూర్ అన్నమయ్య వీ. నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే సాహిత్యంలో నిరంతర కృషి జరుగుతుందో అక్కడ ప్రజలు చైతన్యవంతులుగా ఉంటారని, అక్కడ ప్రగతి తో పాటు నైతిక విలువల ఉద్దీపన కొనసాగుతుందని అన్నారు. తెలుగు సాహిత్యంలో హరిదా పాత్ర అమోఘం అన్నారు. జిల్లాస్థాయి హరిదా సరస్వతీ రాజ్ పురస్కారాలను అన్యం పద్మజా రెడ్డి, కామినేని రేణుక, మఠం సుజాత, పి. లక్ష్మణ్, మల్లవరపు చిన్నయ్య లకు అతిథులు బహుకరించారు. 40 మంది కవులతో కవి సమ్మేళనం అలరించింది. ఈ కార్యక్రమంలో దారం గంగాధర్ రచించిన సమాంతర రేఖల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ మద్దుకూరి సాయి బాబు, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, డాక్టర్ గంట్యాల ప్రసాద్, జి. నరసింహస్వామి, నరాల సుధాకర్, కందకుర్తి యాదవరావు, డాక్టర్ శిరీష్, డాక్టర్ సవితా రాణి, జిల్లా సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా టీజీపేటా సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా గోపిరెడ్డి, శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాట యింది. తెలంగాణ రాష్ట్ర సంఘం ఆదేశానుసారం ఆదివారం సాయంత్రం జిల్లా కార్యాలయంలో టిజిపేట సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో ఇదివరకు ఉన్న అధ్యక్షుడు బద్దం గోపిరెడ్డిని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఇదివరకు కోశాధికారిగా ఉన్న కస్తూరి శ్రీనివాస్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి నివేదిక సమర్పించిన అనంతరం ఎజెండాలో ఉన్న అంశాలను చర్చించి గత రెండు సంవత్సరాలుగా వ్యాయామ విద్య అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల అభ్యున్నతికి చేసిన కార్యక్రమాల్లో భాగస్వాములైన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల అంగీకారం మేరకు ఇదివరకు కొనసాగిన కార్యవర్గాన్ని రద్దు చేస్తూ నూతన కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో వారి అంగీకారం మేరకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పడిన నూతన కార్యవర్గానికి సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

**నూతన కార్యవర్గం ఇదే...**

అధ్యక్షునిగా బద్దం గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి శ్రీనివాస్, కోశాధికారిగా బి. ఆర్. రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా మాన్యం పావని, గునుకొండ సుశీల్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఎం. ప్రతిభ, ఈ. సౌజన్య, బి. రాజ్ కుమార్ రెడ్డి, జి. గంగాదాస్, కార్యవర్గ సభ్యులుగా ఎన్. శ్రీనివాస్, ఎం. సంతోషి, ఏ. శ్యామల, వీ. కల్పన, దామెరా సునీల్, నాగేశ్వరరావు నూతన కార్యవర్గంలో ఉన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం..

**తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.. ముఖ్య అతిథిగా కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు. తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసిఆర్) నవంబర్ 29 నుండి డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ఏర్పాటుకు మొదటి ప్రకటన చేయించుకొని దీక్ష విరమింప చేసిన రోజు కాబట్టి 9-12-2024 సోమవారం రోజున మధ్యాహ్నం 3: 30 నిమిషాలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయం (దుండిగల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం బి. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) చేతుల మీదుగా జరుగుతుంది కావున ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ హాజరై అనంతరము జరిగే సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.. మాధవరం రోజా దేవి రంగారావు కార్పొరేటర్ వివేకానంద నగర్ డివిజన్-122 శేరిలింగంపల్లి నియోజకవర్గం

## నాగమయ్య ఆలయంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



వరంగల్ నగరం అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోనీ నాగమయ్య దేవాలయంలో ఆదివారం నాగమయ్య కుటీర గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వ హించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో దాదాపు 2000 మంది స్వాములు, భక్తులు పాల్గొని, అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో భజనలు చేసి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్, కార్పొరేటర్ అందె నవీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు యోగానంద్ గురుస్వామి అయ్యప్ప పాటలతో నాగమయ్య ప్రాంతం అయ్యప్ప నామ స్మరణతో మారు మోగింది. పాటలు పాడుతూ భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగమయ్య ఆలయ పూజారి కోటయ్య శర్మ, రాము శర్మ, కుటీర స్వాములు, భక్తులు హాజరై అయ్యప్ప తీర్థ ప్రసాదాలు అన్న వితరణ స్వీకరించారు.

## రాజీవ్ గాంధీ నగర్ కాలనీ వాసులను ఆత్మీయ పలకరింపు..

**కాలనీలో 90 శాతం పనులు పూర్తి చేసినందుకు కాలనీ వాసులు శాలువాతో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్‌కు సన్మానం..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎల్లమ్మబండ లోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. కాలనీలో పెండింగ్ లో ఉన్న రెండు రోడ్లు 40 ఫీట్ రోడ్డులో ఉన్న డ్రైనేజీ పనులు జరగాల్సి ఉండగా, మంచి నీరు మొదలగు సమస్యలపై కార్పొరేటర్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వారిని ఆదేశించడం జరిగింది. డివిజన్ లో పెండింగ్ పనులన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వీలైనంత త్వరగా అన్ని పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కాలనీలో ఏ రకమైన సమస్య తలెత్తినా పరిష్కారం దిశగా కృషి చేద్దామని కార్పొరేటర్ అన్నారు. కాలనీలో 90 శాతం పనులు పూర్తి చేసినందుకు కాలనీ వాసులు శాలువాతో సత్కరించుకోవడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల శ్రీనివాస్, సిహెచ్ .భాస్కర్, పోశెట్టి గౌడ్, కాలనీ వాసులు మురళి, ఇంత్యాజ్, రవి, ధనుంజయ, గుడారయ్య, సురేష్, రాము,డాక్టర్ చంద్రశేఖర్, సతీష్, ఫయ్యాజ్, వెంకటేష్, వినోద్, శ్రీనాథ్ రెడ్డి, బాలాజీ, వెంకటేశ్వర్లు, కృష్ణ, నాగరాజు, అరవింద్, మదర్ వలీ, రఫేఖ్, శ్రీహరి, నగేష్, యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో అంబరాన్నంటిన కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు..

**బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గ ఫతేనగర్ డివిజన్లో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన విజయోత్సవ కేకును నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కట్ చేశారు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ రమేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాకంటక పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని పేర్కొన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ,కుక్కల రమేష్, బాకీ, రాజు, కిట్టు, లక్ష్మయ్య ,అయాజ్, శేఖర్, మద్దూరి రాము, హరి ప్రసాద్ ,శివ చౌదరి, రమణ, వాసు, జహంగీర్, నవాబ్, రాజ్ పటేల్, జ్యోతి, రజిని తదితరులు పాల్గొన్నారు..

## ఫతే నగర్ నుండి శబరిమల వరకు మహా పాదయాత్ర

**ముగించుకొని వచ్చిన గురు స్వామి వాసు గుప్త..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వాసు గుప్త గురుస్వామి ఫతే నగర్ నుండి మొట్టమొదటిసారిగా శబరిమల వరకు పాదయాత్ర చేసి విజయవంతంగా యాత్రను ముగించుకొని తన స్వగృహానికి చేరుకున్న సందర్భంగా స్వాగత సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ శ్రీ మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి, రమణ గురుస్వామి దివ్య ఆశీస్సులతో ఫతేనగర్ నుండి 41 రోజు మండల దీక్ష పూర్తి చేసుకుని, శబరిమల మహాపాదయాత్ర ముగించుకొని దిగ్విజయంగా తిరుగు స్వగృహం చేరుకున్న అని తెలియచేశారు. ఈ పాదయాత్ర ఒక ఆధ్యాత్మిక అనుభూతని, స్వామివారి ఆశీస్సులతోనే దీన్ని విజయవంతంగా పూర్తిచేయగలిగానని పేర్కొన్నారు. ఈ స్వాగతం నాకు మరింత ప్రేరణను అందిస్తోందని తెలియచేశారు. అనంతరం రమణ గురుస్వామి, ఆర్కే రాజు గురుస్వామి, అయ్యప్ప స్వాముల బృందం శాలువాతో సత్కరించి పూలదండలతో స్వాగతం పలకడం జరిగింది...



# సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలి

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు వినతి**

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:



హైదరాబాద్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం-2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. రేపు జరిగే శాసనమండలి సమావేశాలలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ప్రస్తావిస్తానన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. తమతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలు వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన పోలిశెట్టి హైమావతి తండ్రి వలిశెట్టి రఘుపతి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు అందరు కలిసి ఆదివారం వారి గృహానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. హైమావతి కి తమవంతుగా రూ.15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఎప్పుడు ఇలాంటి కష్టం ఎదురైనా మేమంతా తోడు ఉంటామని భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో కొండేటి మధు, తుమ్మల శ్రీధర్, గాయాల సుమన్, తోటకూరి శ్రీధర్, గిరిక సురేష్, వన్నాల నాగరాజు, కొండేటి భాస్కర్, చందు అశోక్, ప్రవీణ్, గజ్జల రమేష్, సుదర్శన్, ధనలక్ష్మి, భాగ్య, గీర్వాని, మైదం రజిత, మాధవి, ఎండి హసీనా, తుమ్మల ఎల్లయ్య, సంకురి శ్రీను, చిన్న ప్రవీణ్, హేమంత్, రామచంద్ర, ఉస్మాన్ పాషా, అయిత రవి, డి.అశోక్, దామర రాజు తదితరులు ఉన్నారు.



TIMES OF VARTHA (09-12-2024)MAA_times of varha main (13-2).qxd 12/9/2024 6:45 AM Page 7



## అనారోగ్య బాధితునికి ఈగ మల్లేశం పరామర్శ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన నాగెల్లి సురేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి నాగెల్లి సురేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అందించారు. వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, సీనియర్ నాయకులు సిలువేరు కుమార స్వామి, వర్ధన్నపేట కౌన్సిలర్ తోటకూరి రాజమణి, నాయకులు తుమ్మల యాకయ్య, కరిమిళ్ళ సంపత్‌రావు, సిలువేరు రాజు, రాజాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)..

గతంలో అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఎదురుదాడికి పాలకపక్షం అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. గత బీ ఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి స్థానంలో కొత్త ఆర్ ఓఆర్ చట్టాన్ని ఇదే సమావేశాలలో తీసుకరాబోతున్నట్టు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించిన తెలిసిందే. కాగా దీంతో పాటు ఇదివరకే ఆర్డినెన్స్‌తో తీసుకొచ్చిన హైడ్రా బిల్లు ఈ సమావేశాల లో చట్టం కాబోతుంది. అలాగే మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ నామకరణం, గతంలో గవర్నర్ తమిళసై హయాంలో తిరస్కరించిన కొన్ని బిల్లులకు కూడా కొన్ని సవరణలతో ఈ సమావేశాలలో ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్టు సమాచారం.

### అస్త్రశస్త్రాలతో పాలక,ప్రతిపక్షాలు సిద్ధం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పక్కదారి పట్టిన ధ రణి తప్పిదాలు, విద్యుత్ కేంద్రాలపై ఏర్పాటులో జరిగి న అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టులో బ్యారేజీల కుంగుబాటు, ఫోన్ ట్యాపింగ్ తదితర అంశాలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిషన్లపై కూడా ఈ సమావేశాల లో పెట్టాలని పాలకపక్షం భావిస్తుంగా, కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవ డం, పూర్తిస్థాయిలో జరగకపోవడం, మూసీనదిలో అక్రమకట్టడాల కూల్చివేతలు, హైడ్రా చట్టబద్ధతా, అది చేపట్టిన కూల్చివేతలు, గురుకుల విద్యాలయాలలో ఇటీవల జరిగిన ఘటనలు, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలో పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోకపోవడం తదితర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీతకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సమయా త్తం అవుతుంది. ఈ మేరకు పార్టీ ఎ మ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

### సమావేశాలు ఎప్పటివరకు?

శాసనసభా, శాసనమండలి సమావేశాలు ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై సోమవారం స్పీకర్ ప్ర సాద్‌కుమార్ అధ్యక్షతన జరిగే బీఏసీలో (బిజినెస్ అ డ్వజరీ కమిటీ) ఖరారు కానున్నది. పెండింగ్‌లో ఉన్న బిల్లు ల అమోదం కోసం ఈ సమావేశాలను నిర్వహిస్తుండటంతో సమావేశాల పనిదినాలు వారం కంటే మించకపోవచ్చని పాలకపక్ష నేతల సమాచారం. కాగా ఈ సమావేశాలను మొక్కుబడిగా కాకుండా నెల రోజుల పాటు ని ర్వహించాలని సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కెటీఆర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

## ఎయిర్ షో..అదుర్స్

(మొదటి పేజీ తరువాయి)..



ట్యాంక్‌బండ్‌పై చక్కర్లు కొట్టడం వీక్షకులను కట్టిపడేసింది. ఎయిర్‌షోను, రాహుల్ సిప్లిగంజ్ పాటలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, ఆయా శాఖల ఉన్నతాధికారులు ట్యాంక్‌బండ్, ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ వేదికల నుంచి వీక్షించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సమాచార శాఖ కమిషనర్ హరీశ్ స్వాగతం పలికారు.

## కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

(మొదటి పేజీ తరువాయి)..

రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా ఆ విభాగంలో గణనీయనమైన ప్రగతిని సాధించామని వివరించారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికపై పొంగులేటి మాట్లాడారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతల నుంచి టెర్రాసిస్ అనే విదేశీ సంస్థను తప్పించి, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్.ఐ.సీకి వాటిని అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈనెల ఒకటి నుంచి ఎన్.ఐ.సీ ఆ బాధ్యతలను చూస్తోందని చెప్పారు. ధరణి పోర్టల్ కారణంగా రైతులు గతంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై వారు సర్వ హక్కులూ కోల్పోయారని చెప్పారు. భూముల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని వాపోయారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని అనేక కష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను అధికారాన్ని అప్పగించామని వివరించారు. ఒక్కప్పుడు ధరణిలో ఏ ఎంట్రీ మారినా, ఎందుకు మారిందో తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో కానీ, కాగితాలపైగానీ ఎలాంటి ఆధారం ఉండేది కాదన్నారు. కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి దరఖాస్తు వచ్చినప్పటి నుండి సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రతీదాన్ని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడైనా చూసుకునేలా చేశామని వివరించారు. గత ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించేవారనీ, కానీ ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ నివేదికను తప్పనిసరి చేశామని పొంగులేటి చెప్పుకొచ్చారు.

## సైన్స్ ఫెయిర్‌లో రాణించిన మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు

### అధ్యాపక బృందాన్ని, విద్యార్థులను, అభినందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

టైమ్స్ఆఫ్ వార్త-భూపాలపల్లి:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో ఆదివారం సీనియర్ విభాగంలో నిర్వహించిన జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర పరిశోధనలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు వేముల సాయిచరణ్, ఎస్.సాయిచరణ్ లు మురికి నీటిని శుద్ధీకరణ చేయడం ఎలా అనే అంశంపై పరిశోధన ప్రాజెక్టు చేశారు. అలాగే బండారి శివ యాదవ్, అరుణ్ కుమార్ లు ఇండస్ట్రియల్ లో కెమికల్ విడుదలయ్యే సమయంలో సిగ్నల్స్ ను ఎలా కనిపెట్టాలో తెలుసుకునే అంశంపై పరిశోధన ప్రాజెక్టు చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు చేసిన విద్యార్థులు ఆయా పరిశోధన ప్రాజెక్టుల గురించి న్యాయ నిర్ణేతలకు వివరించి ద్వితీయ బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్వితీయ బహుమతులను పొందిన మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు మెమొంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుంటూ పరిశోధన కేంద్రాల్లో ప్రతిభ కనబరుస్తూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యారంగంలో పోటీ పడడం అభినందనీయమనీ అన్నారు. అనంతరం మైనార్టీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, సైన్స్ టీచర్లు శ్రీదేవి, సిహెచ్ రవి, ఎం.రవి లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు.

## త్వరలో ఇంటింటికి టి ఫైబర్

(మొదటి పేజీ తరువాయి)..

ప్రోగ్రెసివ్ ఐడియాస్ ను ప్రభుత్వంతో పంచుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. రాష్ట్రంలో ప్రగతిని ఆపాలని విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. రియల్ ఎస్టేట్ లో తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. వచ్చే నాలుగేళ్ళలో ఇండస్ట్రీస్ లోను నంబర్ వన్ గా నిలుస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

### మరిన్ని సేవలతో మీ సేవా మొబైల్ యాప్

మరిన్ని సేవలతో తయారు చేసిన మీ సేవ మొబైల్ యాప్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మొబైల్ లోనే మీ సేవ సర్వీసులు పొందేలా యాప్ రూపకల్పన చేశారు. మీ సేవలో మరో తొమ్మిది రకాల సర్వీసులను ప్రభుత్వం చేర్చినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్యాప్ సర్టిఫికెట్, సిటిజన్ నేమ్ చేంజ్, లోకల్ సర్టిఫికెట్, మైనారిటీ సర్టిఫికెట్, క్రిమిలేయర్, నాన్ క్రిమిలేయర్ సీనియర్ సిటిజన్ మెంటెనెన్స్ వంటి తొమ్మిది రకాల అంశాలను కొత్తగా మీ సేవా మొబైల్ యాప్‌లో చేర్చి అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇన్ని రోజులు ఫిజికల్ గా వెళ్లి తీసుకునే అంశాలను ఇక నుంచి మీ సేవ నుంచే పొందే అవకాశం కల్పించామన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మరోవైపు రైతులకు రుణమాఫీ, బోనస్ కోసం మొబైల్ అప్లికేషన్ మంత్రి ప్రారంభించారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిద్దాం





### ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



తెలంగాణ సాయద రైతాంగ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ సభ పోలేబోయిన కిరణ్ అధ్యక్షతన జరిగింది. సాయుధ రైతాంగ పోరాట అమరుల త్యాగాలను నేటి యువత తెలుసుకొని ఆచరణలో పెట్టాలని ముఖ్య అతిథి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాజిరెడ్డిగూడెంలో దొడ్డి కొమరయ్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయులను ఒక కులానికి పరిమితం చేయకూడదన్నారు. యాదవుల ఆరాధ్య దైవం సౌడమ్మ గుడి వరకు రోడ్డు నిర్మాణం చేస్తానని చెప్పారు. అదేవిధంగా యాదవులకు దొడ్డి కొమరయ్య స్మారక కమ్యూనిటీ హాలును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గొర్రెల మేకల పెంపకందారుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పిల్లి రామరాజు యాదవ్, న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి దేవిడ్ కుమార్, మాజీ ఎంపీపీ మన్నెం లక్ష్మినర్సు రేణుక , సిఐ ఎల్లంల మన్మోహన్ మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో దళిత బహుజన వర్గాలు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రదాత పులిచర్ల శ్రీరాములు, వారి కుమారులు మధుసూదన్, రమేష్, మహేష్, స్టేజి దాత కత్తుల లక్ష్మమ్మ, మాదరబోయిన కృష్ణమూర్తి, దొడ్డి కొమరయ్య యూత్ సభ్యులు గట్టిగొర్ల లింగమల్లు, వల్లాల కోటి, సతీష్, నోముల నరేష్, పొగాకు బాలకృష్ణ, మెరుగు మల్లేష్, వల్లాల ఖాజా, బింగి రమేష్, బొల్లం శ్రీకాంత్, పొగాకు నాగరాజు, పోలేబోయిన వీరష్, వాడకల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం

- విలేకరుల కృషిని అవమానపరుస్తున్న కొంతమంది రాజకీయ నాయకుల తీరు
- మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది?

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి



డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేం దుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.

### తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:

సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్ర మాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వీటన్నింటినీ మీడి యా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలి స్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.

### నిర్లక్ష్యపు ధోరణి

రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.

### యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:

ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?

### నాయకులు తీరును మార్చుకోవాలి:

రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత...